ఎండపల్లిలో 451 ఇందిరమ్మ ఇళ్లు మంజూరు

● 425 ఇళ్లకు ముగ్గులు.. 298 ఇళ్లకు మూడో దశ బిల్లులు



మన తెలంగాణ/ఎండపల్లి: మండలంలో రేవంత్‌రెడ్డి ప్రభుత్వ ఇందిరమ్మ పథకం కింద 451 ఇళ్లు మంజూరయ్యాయని తెలంగాణ రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ ఎండపల్లి మండల సహాయక ఇంజనీర్ సుంకపాక గౌతమి తెలిపారు. నిరుపేదల సొంతింటి లక్ష్యంతో, ఇల్లులేని సొంతస్థలం ఉన్న అర్హులకు ఇందిరమ్మ ఇండ్ల పోర్టల్ ద్వారా రూ.5 లక్షల వరకు సాయం, అసంపూర్తి ఇళ్లకు నిబంధనల మేరకు అదనపు సాయం అందుతుందన్నారు.425 ఇళ్లకు ముగ్గులు, 399 బేస్‌మెంట్‌కు చేరాయి. తొలి దశలో రూ.1 లక్ష చొప్పున చెల్లింపులు పూర్తయ్యాయి. 349 స్లాబ్ స్థాయికి చేరగా, 338 ఇళ్లకు రెండో దశలో రూ.1 లక్ష చొప్పున చెల్లింపులు పూర్తయ్యాయి. 324 ఇళ్ల స్లాబ్‌ల దశ పూర్తికాగా, 298 ఇళ్లకు మూడో దశలో రూ.1.40 లక్షల చొప్పున చెల్లింపులు పూర్తయ్యాయి. మూడు చివరి బిల్లులూ పూర్తయ్యాయన్నారు. నాణ్యతాప్రమాణాలతో ప్లింత్ ఏరియాకు 25 శాతం అదనంగా మాత్రమే స్లాబ్ పెంచి, నిబంధనలు పాటిస్తూ పనులు వేగవంతం చేసి దశలవారీ బిల్లులు పొందాలని సూచించారు.

రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్‌పోటీలకు ఎనిమిది మంది ఎంపిక

మన తెలంగాణ/పెద్దపల్లి టౌన్: జిల్లాలోని గోదావరిఖనిలో జరిగిన అండర్13 జిల్లా స్థాయి సాఫ్ట్‌బాల్ ఎంపికల్లో ప్రతిభ కనబరిచిన పెద్దపల్లి గాయత్రీ విద్యానికేతన్‌కు చెందిన ఎనిమిది మంది విద్యార్థులు రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యారు.ఎంపికైన విద్యార్థులను గాయత్రీ విద్యా సంస్థల చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, గాయత్రీ విద్యానికేతన్ కరస్పాండెంట్ రజనీ దేవి అభినందించారు. విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లోనూ రాణించాలని, భవిష్యత్తులో మరిన్ని క్రీడల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి పేరు తీసుకురావాలని సూచించారు.ఎంపికైన విద్యార్థులు 16న హన్మకొండలో జరిగే రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారు. చైర్మన్ అల్లెంకి శ్రీనివాస్, కరస్పాండెంట్ రజనీ దేవి, ప్రిన్సిపాల్ విజేందర్, పీఈటీ అజయ్ మహేందర్‌లు పాల్గొన్నారు.

అంగన్‌వాడీ సిబ్బందికి సన్మానం



మనతెలంగాణ/కరీంనగర్ అర్బన్: కరీంనగర్‌లోని భగత్‌నగర్ వీరియా సంజయ్‌నగర్ కాలనీ అంగన్‌వాడీ కేంద్రంలో సేవా సంకల్ప్ అభియాన్‌లో భాగంగా అంగన్ మిలన్ సేవ కార్యక్రమం నిర్వహించారు. బీజేపీ రాష్ట్ర అధికార ప్రతినిధి, కరీంనగర్ డిప్యూటీ మేయర్, మాజీ మేయర్ యాదగిరి సునీల్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ప్రధాని నరేంద్ర మోదీ 25 ఏళ్ల ప్రజాసేవను పురస్కరించుకుని దేశవ్యాప్తంగా సేవా సంకల్ప్ అభియాన్ నిర్వహిస్తున్నట్లు బీజేపీ పేర్కొంది. సునీల్ రావు అంగన్‌వాడీ కేంద్రంలోని చిన్నారులతో కాసేపు గడిపారు. పిల్లలకు అందిస్తున్న పోషకాహార పదార్థాలు, ఆహార నాణ్యత, పాలు, గుడ్లు, ఇతర బలవర్ధక ఆహార నిల్వలను పరిశీలించారు. చిన్నారుల ఆరోగ్యం విషయంలో రాజీ పడకుండా సమతుల్య పోషకాహారాన్ని క్రమం తప్పకుండా అందించాలని సూచించారు.అంగన్‌వాడీ టీచర్లు, ఆయాల నిబద్ధత, సేవలను సునీల్ రావు కొనియాడారు. సమాజ పునాదిని బలోపేతం చేయడంలో అంగన్‌వాడీ సిబ్బంది పాత్ర ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. టీచర్లు, ఆయాలను శాలువాలతో సన్మానించారు. పిల్లల పెంపకంలో శ్రద్ధ వహిస్తున్న తల్లిదండ్రులను కూడా సన్మానించి అభినందించారు.బీజేపీ స్థానిక నాయకులు, డివిజన్ ప్రతినిధులు, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆయాలు, మహిళలు, చిన్నారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ఖాళీ బిందెలతో మహిళల రాస్తారోకో



మన తెలంగాణ/చిగురుమామిడి: మండలంలోని కొండాపూర్ గ్రామంలో 10 రోజులుగా తాగునీటి కష్టాలు తీవ్రం కావడంతో గ్రామస్తులు కొండాపూర్ స్టేజీ వద్ద హుస్నాబాద్‌కరీంనగర్ రహదారిపై కాళీబిందెలతో బైఠాయించారు.ఫోర్‌లైన్ రోడ్డు విస్తరణ పనుల్లో జేసీబీలతో తవ్వకాలు జరపడంతో నల్లా పైపులు ధ్వంసమయ్యాయని గ్రామస్తులు ఆరోపించారు. మహిళలు ఖాళీ బిందెలను రహదారి మధ్యలో పెట్టి రాస్తారోకో చేపట్టడంతో హుస్నాబాద్‌కరీంనగర్ రహదారిపై వాహనాలు నిలిచిపోయాయి. ఇరువైపులా బస్సులు గంటల కొద్దీ నిలిచిపోవడంతో ప్రయాణికులు అవస్థలు పడ్డారు.విషయం తెలుసుకున్న కొండాపూర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి అమృత వర్షిణి ఆందోళన స్థలానికి చేరుకుని గ్రామస్తులతో మాట్లాడి నచ్చజెప్పారు. గ్రామంలో నీటి ఎద్దడిని గమనించి తాగునీటిని తెప్పించి, ఇంటింటికీ నీళ్ల పోయించారు. కార్యదర్శి సత్వర చర్యలతో గ్రామస్తులు శాంతించి రాస్తారోకోను విరమించారు.పైప్‌లైన్ మరమ్మతులు వెంటనే చేపట్టేలా చర్యలు తీసుకుంటామని, తాగునీటికి ఎలాంటి ఇబ్బంది రాకుండా చూస్తామని కార్యదర్శి అమృత వర్షిణి తెలిపారు. రోడ్డు విస్తరణ పనుల్లో పైప్‌లైన్ పగిలిపోయిందని, ఇబ్బందులు లేకుండా ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేస్తున్నామని సర్పంచ్ రాజ్‌కుమార్ తెలిపారు.

భూ సమస్యలకు ఈ-సర్వే పరిష్కారం: కలెక్టర్




మన తెలంగాణ/ఓదెల: భూభారతి రీసర్వేతో భూముల హద్దులు నిర్ధారించి సమగ్ర భూ రికార్డులు రూపొందిస్తామని పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష తెలిపారు. రైతులు, ప్రజలు సహకరించాలని కోరారు.ఓదెల మండలం ఇందుర్తి గ్రామంలో మంగళవారం జరిగిన అవగాహన సమావేశంలో ఆయన మాట్లాడారు. కొనుగోళ్లు, అమ్మకాలు, వారసత్వ బదలాయింపులతో హద్దులు, విస్తీర్ణాల్లో తేడాలు వచ్చాయని తెలిపారు. భూ వివాదాల నివారణే రీసర్వే లక్ష్యమని, ఆధునిక పరికరాలతో ప్రతి భూమిని సర్వే చేస్తామని చెప్పారు.జిల్లాలో 190 రెవెన్యూ గ్రామాల్లో తొలి దశకు 70 గ్రామాలను ఎంపిక చేశామని, ఇందుర్తి కూడా వాటిలో ఉందని తెలిపారు. గ్రామ సరిహద్దులు, ఇళ్లు, ప్రభుత్వ ఆస్తులు, వ్యవసాయ భూములను సర్వే చేస్తామన్నారు. వివరాలను ప్రజలకు అందుబాటులో ఉంచి 21 రోజుల అభ్యంతరాల గడువు ఇస్తామని, పరిష్కారం తర్వాత ఆన్‌లైన్‌లో నమోదు చేసి భూధార్ కార్డులు జారీ చేస్తామని పేర్కొన్నారు.ఐదు పైలట్ గ్రామాల్లో సుమారు 99 శాతం సమస్యలు పరిష్కరించగలిగామని, రోజుకు 40 నుంచి 50 ఎకరాలు సర్వే చేయవచ్చని తెలిపారు. ఏ భూమిని ఎప్పుడు సర్వే చేస్తారో ముందే రైతులకు తెలియజేస్తామని, పత్రాలు తీసుకుని నిర్ణీత సమయంలో భూముల వద్ద ఉండాలని సిబ్బందికి సహకరించాలని సూచించారు. రికార్డులు 60 నుంచి 70 సంవత్సరాలు ఉపయోగపడతాయని చెప్పారు. తహసీల్దార్ వనజ, రెవెన్యూ అధికారులు, సర్వే సిబ్బంది, ప్రజాప్రతినిధులు, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

సైబర్ కేసుల దర్యాప్తు వేగవంతం చేయాలి

మన తెలంగాణ/జగిత్యాల: సైబర్ నేరాలపై ప్రతి ఫిర్యాదుపై తక్షణమే స్పందించి, కేసుల దర్యాప్తు వేగవంతం చేసి బాధితులకు సత్వర న్యాయం అందేలా పనిచేయాలని జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ అన్నారు. మంగళవారం జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో సైబర్ నేరాల దర్యాప్తు, కేసుల పురోగతిపై అధికారులతో సమీక్ష నిర్వహించారు.నమోదైన కేసులు, దర్యాప్తు పురోగతి, నిందితుల గుర్తింపు, అరెస్టులు, సహాయ చర్యలను సమీక్షించారు. పెండింగ్ కేసులను పూర్తి చేసి, నిందితులను గుర్తించి చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, పోలీస్ స్టేషన్ కేసులను సీఐలు పర్యవేక్షించాలని సూచించారు. సాంకేతిక పరిజ్ఞానం, డిజిటల్ ఆధారాలను వినియోగించి, ఇతర రాష్ట్రాల నిందితుల గుర్తింపునకు రాష్ట్రాల పోలీస్ శాఖలతో సమన్వయం చేసుకోవాలని, అవసరమైతే ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేయాలని ఆదేశించారు.సమావేశంలో సీఐలు రామ్ నరసింహారెడ్డి, సుధాకర్, కరుణాకర్, సురేష్ బాబు, లక్ష్మీ నారాయణ, సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్ కృష్ణ మూర్తి, సైబర్ క్రైమ్ ఎస్ఐలు కృష్ణ, దినేష్, సైబర్ క్రైమ్ సిబ్బంది పాల్గొన్నారు.



పల్లె దవాఖానాల పనులు అసంపూర్తి



● పలు గ్రామాల్లో ప్రారంభం కాని నిర్మాణాలు

● వైద్యం కోసం పట్టణాలకు పరుగులు

మన తెలంగాణ/మెట్‌పల్లి రూరల్: గ్రామీణ ప్రాంత ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలను అందుబాటులోకి తేవాలనే లక్ష్యంతో గత ప్రభుత్వం చేపట్టిన పల్లె దవాఖానాల నిర్మాణాలు మెట్‌పల్లి మండలంలో నత్తనడకన సాగుతున్నాయని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం మారినప్పటికీ దవాఖానాల నిర్మాణ పరిస్థితిలో మార్పు లేదని వారు చెబుతున్నారు.మండలంలోని పలు గ్రామాల్లో పల్లె దవాఖానాల భవన నిర్మాణ పనులు ప్రారంభమైనప్పటికీ, ఏళ్ల గడుస్తున్నా పూర్తికాలేదని స్థానికులు పేర్కొంటున్నారు. మరికొన్ని గ్రామాల్లో పునాదుల దశలోనే పనులు ఆగిపోగా, ఇంకొన్ని చోట్ల పనులు ప్రారంభం కాలేదని చెబుతున్నారు. దీంతో గ్రామీణ ప్రజలకు ప్రాథమిక వైద్య సేవలు ఎప్పుడు అందుబాటులోకి వస్తాయనే అస్పష్టత నెలకొందని వారు అంటున్నారు.గ్రామాల్లో జ్వరం, దగ్గు, జలుబు వంటి అనారోగ్య సమస్యలు తలెత్తినప్పుడు స్థానికంగా వైద్యం అందక ఇబ్బందులు పడుతున్నామని గ్రామస్థులు వాపోతున్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో సమీప పట్టణాలకు లేదా మండల కేంద్రమైన మెట్‌పల్లికి వెళ్లాల్సి వస్తోందని తెలిపారు. పల్లె దవాఖానాలు పూర్తయి వైద్య సిబ్బంది అందుబాటులోకి వస్తే ఆర్థికంగా, ఆరోగ్యపరంగా ఊరట లభిస్తుందని పేర్కొన్నారు.

అసంపూర్తిగా నిలిచిన భవనాల నిర్మాణాలు ఎప్పటికి పూర్తవుతాయని, పనులు ప్రారంభం కాని గ్రామాల్లో ఎప్పుడు మొదలవుతాయని ప్రజలు ప్రశ్నిస్తున్నారు. భవనాలు పూర్తయ్యాక వైద్యులు, సిబ్బంది, మందులు, వైద్య పరికరాలను ఎప్పుడు సమకూరుస్తారని అడుగుతున్నారు. దవాఖానాల ప్రారంభానికి ప్రభుత్వం లేదా అధికారులు నిర్దిష్ట గడువును ఎందుకు ప్రకటించడం లేదని ప్రశ్నిస్తున్నారు. ప్రభుత్వాలు మారినా ప్రజల ప్రాథమిక ఆరోగ్య అవసరాలు తీరడం లేదని ప్రజలు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. సంబంధిత వైద్య, పంచాయతీరాజ్ శాఖ అధికారులు స్పష్టమైన ప్రకటన చేయాలని మెట్‌పల్లి మండల ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అసంపూర్తిగా ఉన్న పల్లె దవాఖానాల పనులను త్వరితగతిన పూర్తి చేసి, అన్ని గ్రామాల్లో వైద్య సేవలను అందుబాటులోకి తీసుకురావాలని కోరుతున్నారు.

మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి



మన తెలంగాణ/జగిత్యాల ప్రతినిధి: మైనారిటీ మహిళల స్వయం ఉపాధి కోసం తెలంగాణ ప్రభుత్వం పథకాలు అమలు చేస్తోందని జగిత్యాల ఎమ్మెల్యే డా. సంజయ్ కుమార్ అన్నారు.ఇందిరమ్మ మైనారిటీ మహిళా యోజన 202526 కింద జగిత్యాల అర్బన్ మండలం మోతే, దరూర్ గ్రామాల ఇద్దరు మహిళలకు మంగళవారం క్యాంపు కార్యాలయంలో చెక్కులు అందజేశారు. మోతేకు చెందిన షేక్ బీబీ, భర్త షేక్ బికారీ బాషాకు కిరాణా దుకాణం కోసం, దరూర్‌కు చెందిన షబానా, భర్త షేక్ అహ్మద్‌కు టైలరింగ్ బోటిక్ కోసం ఒక్కొక్కరికి రూ.50 వేల చొప్పున ఇచ్చారు.స్వయం ఉపాధి ద్వారా మహిళలు ఎదగాలని ఎమ్మెల్యే సూచించారు. మహిళా సాధికారతకు ప్రభుత్వం కృషి చేస్తోందని, యూనియన్ బ్యాంక్ ఆధ్వర్యంలో ఆర్‌ఎస్‌ఈటీఐ శిక్షణ ఇస్తోందని తెలిపారు. ఎంపీడీవో వాసవి, పీఏసీఎస్ చైర్మన్ కొలుగూరి దామోదర్ రావు, సర్పంచ్ మహేష్, ములసపు మహేష్, మతులాపురం శేఖర్, సంజీవ్, రఘు, అధికారులు, నాయకులు, మైనారిటీ మహిళలు పాల్గొన్నారు

ఓటు హక్కును కాపాడుకోవాలి



మన తెలంగాణ/జగిత్యాల: ప్రజాస్వామ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.ఇండియా కూటమి ఆదేశాల మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో మిత్రపక్షాల నాయకులతో మంగళవారం నిర్వహించిన ప్రజాస్వామ్య పరిరక్షణ వారోత్సవం ఓటును కాపాడండి, దేశాన్ని కాపాడండి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఓటు చోరీకి పాల్పడుతోందని, ఎన్నికల సంఘాన్ని అడ్డుపెట్టుకొని పెద్ద సంఖ్యలో ఓట్ల తొలగింపునకు ప్రయత్నాలు జరుగుతున్నాయని మంత్రి ఆరోపించారు. ఓటు హక్కును కాపాడుకోవడం ప్రతి ఒక్కరి బాధ్యతన్నారు.ఓటు విలువైన హక్కని, దానిని కాపాడుకోవడం ప్రజాస్వామ్యాన్ని కాపాడుకోవడమేనన్నారు. అర్హులైన ఓటర్ల పేర్లు తొలగించకుండా పారదర్శక ప్రక్రియ, జాబితాల మార్పులు, తొలగింపులపై ప్రజలకు స్పష్టత ఉండాలని డిమాండ్ చేశారు.బీజేపీ నాయకులు మతాల పేరుతో రాజకీయాలు చేయడం తప్ప ప్రజల సమస్యలపై దృష్టి పెట్టడం లేదని విమర్శించారు. కార్యక్రమంలో మిత్రపక్షాల నాయకులు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, యువజన నాయకులు, మహిళా నాయకులు తదితరులు పాల్గొన్నారు.

హత్యాయత్నం కేసులో ప్రధాన నిందితుడి అరెస్ట్

మన తెలంగాణ/కోరుట్ల టౌన్: కోరుట్ల పట్టణంలో 2024లో నమోదైన హత్యాయత్నం, నేరపూరిత కుట్ర కేసులో చాలాకాలంగా పరారీలో ఉన్న ప్రధాన నిందితుడు ఠాకూర్ వినయ్‌సింగ్(31)ను కోరుట్ల పోలీసులు మంగళవారం అరెస్ట్ చేశారు. విశ్వసనీయ సమాచారం మేరకు కోరుట్ల బస్‌స్టాండ్ వద్ద అతడిని అదుపులోకి తీసుకున్నట్లు పోలీసులు తెలిపారు. పోలీసుల వివరాల ప్రకారం, 2024 జూన్ 24న రాత్రి గాంధీ రోడ్‌లో పాత కక్షల నేపథ్యంలో పొగాకు రాజేష్‌పై నిందితులు పథకం ప్రకారం దాడి చేసి హత్యకు ప్రయత్నించిన ఘటనపై కేసు నమోదైంది. ఈ కేసులో ఇతర నిందితులను ఇప్పటికే అరెస్ట్ చేసి న్యాయస్థానం ఎదుట హాజరుపరిచారు. ప్రధాన నిందితుడు వినయ్‌సింగ్ అప్పటి నుంచి పరారీలో ఉన్నాడు.కోరుట్ల సీఐ కె. లక్ష్మీ నారాయణ ఆధ్వర్యంలో ఎస్ఐ జి. శ్యామ్‌రాజ్, సిబ్బంది గాలింపు చేపట్టి నిందితుడిని పట్టుకున్నారు. అనంతరం వైద్య పరీక్షలు నిర్వహించి న్యాయస్థానం ఎదుట హాజరుపరచగా, 14 రోజుల న్యాయ నిర్బంధానికి తరలించారు.అరెస్టులో పాల్గొన్న సీఐ కె. లక్ష్మీ నారాయణ, ఎస్ఐ జి. శ్యామ్‌రాజ్, పోలీసు సిబ్బందిని జగిత్యాల జిల్లా ఎస్పీ అభినందించారు.

రాజన్న ఆలయంలో కాంక్రీట్ పనులు వద్దు: కవిత



మన తెలంగాణ/ వేముల వాడ : కవిత వేములవాడలోని రాజన్న ఆలయంలో దర్శనం చేసుకుని కోడె మొక్కులు చెల్లించారు. ఆలయంలో కాంక్రీట్ నిర్మాణాలకు బదులుగా ఆగమశాస్త్రం ప్రకారం కృష్ణ శిలతో నిర్మాణాలు చేపట్టాలని డి మాండ్ చేశారు. కోడెల సంరక్షణలో ని ర్లక్ష్యం జరుగుతోందని, ఆహారం, నీరు అందక అవి మృతి చెందుతున్నాయని ఆరోపించారు. ఆలయ అభివృద్ధికి కేటాయించిన రూ.250 కోట్ల నిధులతో రాజన్న చెరువు ప్రక్షాళన, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ పనులు చేపట్టాలని కోరారు. రుద్రంగి రిజర్వాయర్, కాలువల పనులు పూర్తి చేసి 63 వేల ఎకరాలకు సాగునీరు అందించాలని అన్నారు. నవంబర్ నెలాఖరు వరకు రైతులకు 24 గంటల విద్యుత్ సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. మిడ్ మానేరుఅప్పర్ మానేరు నర్మాల లింక్ ప్రాజెక్టును త్వరగా పూర్తి చేయాలని కోరారు. సిరిసిల్ల సెస్లో అవినీతిపై విచారణ జరపాలని, అగ్నిప్రమాదంపై సిట్టింగ్ విచారణ చేపట్టాలని అన్నారు. గల్ఫ్‌లో మృతి చెందిన 112 మంది కార్మికుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ఇవ్వాలని డిమాండ్ చేశారు. జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు కేటాయించాలని, నేరళ్ల ఘటనకు సంబంధించిన నివేదికలను బహిర్గతం చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నారు.

shubham **శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కో. లిమిటెడ్**

కార్పొరేట్ కార్యాలయం: 425, ఉద్యోగ్ విహార్ ఫేజ్ IV, గుర్గావ్-122015 (హర్యానా)

ఫోన్ : 0124-4212530/31/32, ఇ-మెయిల్: customercare@shubham.com, వెబ్‌సైట్: www.shubham.co

డిమాండ్ నోటీసు

సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (ఇకమీదట చట్టముగా పరిగణించబడును)లోని సెక్షన్ 13(2) క్రింద నోటీసు

శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్ సమీకృత కార్యాలయం 608-609, 6వ అంతస్తు, బ్లాక్-సి, అస్సెట్ ఇంప్రూవ్‌మెంట్ లవర్, కమ్యూనిటీ సెంటర్, సరైనా మినార్, న్యూ ఢిల్లీ-110028 (ఇకమీదట SHDFCL గా పిలువబడును) సెక్యూరిటీ క్రెడిటార్‌గా మీ రుణ ఖాతాను NPAగా నిర్ణయించడమైనదని మీ దృష్టికి తీసుకురావడమైనది. మరియు SHDFCL కు మీ రుణానికి సంబంధించి రుణగ్రహీతలు మొత్తాన్ని మీరు చెల్లించవలసి ఉంది. అనుషంగిక ఖర్చులు, వ్యయం, చార్జీలు మొదలగు వాటితో కలిపి సదరు మొత్తంపై ఒప్పంద రేటు వంతున భవిష్య వడ్డీని మీరు చెల్లించవలసి ఉంది. సదరు నోటీసు తేదీ నుండి **60 రోజులలోగా** SHDFCL కు మీ రుణ బకాయిలను పూర్తిగా చెల్లించాల్సిందిగా మిమ్మల్ని కోరడమైనది. విఫలమైనచో చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అధికారాలను వినియోగించుకొనుటకు SHDFCL వారికి పూర్తి అధికారములు కలవు. రుణగ్రహీతలు మరియు సెక్యూరిటీ ఆస్తుల వివరాలు దిగువ తెలుపబడినవి.

క్ర. సం.	రుణం నెం./ రుణగ్రహీత & సహ-రుణగ్రహీత పేరు	దరఖాస్తుదారు చిరునామా	డిమాండ్ నోటీసు తేదీ & మొత్తం	సెక్యూర్డ్ ఆస్తి
1	OKNR250300 0005105255, నిమ్మ శ్రీనివాస్, నిమ్మ సుజాత	ప్లి/ఓ లచ్చయ్య 2-7-22 1 తెనుగువాడ పెద్దపల్లి కరీంనగర్, తెలంగాణ-505172	12-09-2026 & Rs. 8,49,532/-	ఇంటి నం 2-7-2/1/1 సర్వే నం. 1/1 వార్డ్ నెం 02 బ్లాక్ నెం 07 తెనుగువాడ పెద్దపల్లి టౌన్ పెద్దపల్లి మ్యూనిసిపాలిటీ పెద్దపల్లి మండలం పెద్దపల్లి జిల్లా, తెలంగాణ 505172. విస్తీర్ణం: 2808 చ.అ; **సరిహద్దులు: తూర్పు:** భూతగద్ద కోటయ్య యొక్క ఇంటి నెం. 2-7-2/2, **పడమర:** భూతగద్ద వెంకటేశం ఇంటి నం. **ఉత్తరం:** ఆలుబోజు రాకేష్ ఖాళీ స్థలం, **దక్షిణం :** రోడ్డు.
2	OWGL240100 0005077009, వల్లకట్ల సుదర్శన్, వల్లకట్ల రతిత	ఇంటి నం.16-1-148/1/ఎ, హనుమాండ్లపల్లి, జమ్మికుంట, కరీంనగర్, తెలంగాణ-505122	12-09-2026 & Rs. 15,99,694/-	ఇంటి నం. 16-1-148/1/ఎ, సర్వే నం.744, భగత్ నగర్, జమ్మికుంట గ్రామం జమ్మికుంట మండలం, జిల్లా కరీంనగర్, తెలంగాణ-505122. విస్తీర్ణం: 936.52చ.గ.ల **సరిహద్దులు: తూర్పు:** 15' వెడల్పు ప్రతిపాదిత రోడ్, **పడమర:** పీలం అబ్రహం యొక్క హెచ్.నెం.16-1-136, **ఉత్తరం:** రాత భూమి (దారి ఛారతి), **దక్షిణం:** చిలుకూరి కృష్ణా రెడ్డి ప్లాట్ మరియు మంతెన అరవింద్ ప్లాట్.

ప్రదేశము : కరీంనగర్
తేది : 06.10.2026

అధీకృత అధికారి
శుభమ్ హౌసింగ్ డెవలప్‌మెంట్ ఫైనాన్స్ కంపెనీ లిమిటెడ్

homefirst We'll take you home

Home First Finance Company India Limited
CIN: L65990MH2010PLC20703 Website:homefirstindia.com
Ph: 180030008425 Email ID:loanfirst@homefirstindia.com

POSSESSION NOTICE

రిఫరెన్స్ : సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 లోని రూల్ 8తో సబ్ రూల్ (1) క్రింద స్వాధీనతా ప్రకటన

హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్ యొక్క అధీకృత అధికారిగా దిగువ సంతకందారు సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 (చట్టం నెం. 54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 3తో చదువబడే సెక్షన్ 13(2) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించుకొనుచూ సంబంధిత నోటీసుల స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తాలను తిరిగి చెల్లించమని దిగువ తెలిపిన వారిని మీరు / రుణగ్రహీతలను కోరుతూ, దిగువ తెలిపిన సంబంధిత తేదీలలో డిమాండ్ నోటీసు జారీ చేయడమైనది. దిగువ పేర్కొన్న మీరు/ రుణగ్రహీతలందరూ నిర్దిష్ట కాలపరిమితిలోగా రావలసిన మొత్తం బకాయిలను తిరిగి చెల్లించడంలో విఫలమయ్యారు, అందువలన **హోమ్ ఫస్ట్ ఫైనాన్స్ కంపెనీ ఇండియా లిమిటెడ్** వారు సదరు రూల్స్‌తో చదువబడుతూ SARFAESI యాక్ట్ 2002లోని సెక్షన్ 13లో సబ్ సెక్షన్ (4) నిబంధనల క్రింద సంక్రమించిన హక్కులను వినియోగించుకొంటూ, దిగువ తెలిపిన సెక్యూర్డ్ ఆస్తులను **స్వాధీనం** చేసుకోవడమైనది.

క్ర. సం.	రుణగ్రహీత(లు)/ సహ రుణగ్రహీతలు / హామీదారు(లు) పేరు	తనఖా ఆస్తి వివరణ	డిమాండ్ నోటీసు తేది	డిమాండ్ నోటీసు తేదీ నాటికి రావలసిన మొత్తం బకాయిలు (రూ.)	స్వాధీనతా తేది
1.	దావ దుర్గాప్రసాద్, దావ శంకర్, దావ విజయ	ఇం.నెం.12-13/3, ఇందిరమ్మ కాలనీ, కంటి ఆసుపత్రి దగ్గర, రేకుర్తి, కరీంనగర్, కరీంనగర్, తెలంగాణ,505001, **సరిహద్దులు: తూర్పు:** 15' వెడల్పు రోడ్డు, **పడమర:** ఇతరుల ఇల్లు, **ఉత్తరం:** మహీ ఇంటి.నెం.12-12/3 (ప్లాట్ నెం 19), **దక్షిణం:** లక్ష్మణ్ యొక్క ఇల్లు, (ప్లాట్ నెం 17)	03-08-2026	5,44,350	05-10-2026
2.	నేదునూరి మహేష్, నేదునూరి నిహారిక	సెర్.నెం: 9-17/2 భాగం ప్లాట్ నెం: 73లో సై.నెం: 738, బొమ్మకల్ గ్రామం, కరీంనగర్ రూరల్ మండలం, కరీంనగర్, తెలంగాణ, 505001, **సరిహద్దులు : తూర్పు :** ప్లాట్ నెం: 75, **పడమర :** 20' వెడల్పు రోడ్డు, **ఉత్తరం :** ప్లాట్ నెం: 74, **దక్షిణం :** 25 పార్టీ ఇంటి నం.: 9-17/2 కోసం ఇంటి మిగిలిన భాగం.	03-08-2026	10,30,368	05-10-2026
3.	ఎనుకొండ మనోజ్ కుమార్, ఎనుకొండ లక్ష్మారెడ్డి, ఎనుకొండ సత్తమ్మ	ఇంటి నెం.6-52 గుమ్లాపూర్ కరీంనగర్ జిల్లా జిపి పరిమితుల్లో దొప్పదండి మండలం గుమ్లాపూర్ గ్రామంలో ఉంది. 505531, కరీంనగర్, తెలంగాణ, 505531, **సరిహద్దులు: తూర్పు:** ఇతరుల రోడ్, **పడమర:** మెరుగుమాద్ల తిరుపతి యొక్క ఇల్లు, **ఉత్తరం:** మాదా వెంకట్ రెడ్డి యొక్క ఇల్లు, **దక్షిణం:** దొప్పదండి నుండి రామడుగు రోడ్.	03-08-2026	14,79,066	05-10-2026
4.	వడ్నూరి దివాకర్, వడ్నూరి అనూష	ఇంటి నం. 4-2-67, సర్వే నం. 24/ఖి, అపురూపనగర్, అంబేద్కర్‌నగర్‌లో ఉంది, ధోబిగల్లి, కరీంనగర్, తెలంగాణ, 505301, **సరిహద్దులు: తూర్పు:** అపురూప ఎల్లయ్య ఖాళీ స్థలం, **పడమర:** వడ్నూరి నాగరాజు తండ్రి బాలయ్య ఖాళీ స్థలం, **ఉత్తరం:** 18'-0" వెడల్పు రోడ్, **దక్షిణం:** వడ్నూరి నాగరాజు తండ్రి బాలయ్య యొక్క ఇంటి నం. 4-2-67/ఎ.	03-08-2026	15,90,135	05-10-2026

సదరు మొత్తమును తిరిగి చెల్లించుటలో రుణగ్రహీతలు విఫలమైనందున, పైన తెలిపిన సదరు రూల్‌లోని రూల్ 8తో చదువబడు సదరు చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద అతనికి/ ఆమెకు సంక్రమించిన అధికారములను వినియోగించుకొనుచూ దిగువ తెలిపిన ఆస్తిని దిగువ సంతకందారు స్వాధీనం చేసుకోవడమైనదని రుణగ్రహీత/ హామీదారు మ